క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండల విద్యాధికారిగా చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు దుస్స సధాకర్ ఆధ్వర్యంలో ఎంఈఓను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లిగోరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవిలత, ఎమ్‌పీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి మధుకర్‌రెడ్డి, సీఆర్‌పీ సహదేవ్, ఎమ్ఐఎస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు సేఫ్టీ కిట్ల పంపిణీ



మల్హర్: స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడిచర్ల గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ పంచాయతీ కార్మికులకు సేఫ్టీ కిట్స్ (కొబ్బరి నూనె డబ్బా, రెండు సోప్‌లు, బెల్లం) డీఎల్‌పీఓ వీరభద్రయ్య, ఎంపీడీఓ శ్యాంసుందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ.. షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమంలో భాగంగా తన ఆధ్వర్యంలో కిట్స్ పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రోగాం ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో కూడా పారిశుద్ధ్య సిబ్బందికి ప్రతినెల ఈ కిట్స్ పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నిరసన

కాటారం: నల్గొండ జిల్లాలో పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయడానికి సంఘీభావంగా గురువారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు నిరసన తెలిపారు. నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

కాటారం: సీపీఎం నిత్యం ప్రజల పక్షం నిలుస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల ప్రథమ మహాసభ నిర్వహించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి పంతాపం ప్రకటించిన అనంతరం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

30న సర్వసభ్య సమావేశం

కాటారం: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 30న సంఘం చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సీఈఓ ఎడ్ల సతీశ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం లావాదేవీలు, నిధులు, ఖర్చులు, చేపట్టబోయే అభివృద్ధి పనుల, తీర్మానాలపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. పాలకవర్గ సభ్యులు, రైతులు సకాలంలో హాజరై సమావేశం విజయవంతం చేయాలని సీఈఓ కోరారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి



మల్లయ్య(ఫైల్)

టేకుమట్ల: ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయి వ్యక్తి మృతి చెందిన సంఘటన టేకుమట్ల మండలంలోని బూర్నపల్లి శివారు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పొన్నం మల్లయ్య (65) సిమ్ కోసం తన ద్విచక్ర వాహనం కోసం మండల కేంద్రానికి వచ్చి తిరిగి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోవడంతో తలకు బలమైన దెబ్బ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

దోమల నివారణ మందు పిచికారీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని తిప్పాపురం గ్రామంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రెండవ విడత దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాఘవులు, రాజేష్, మోహన్ కృష్ణ తదితరులు ఉన్నారు.

భూపాలపల్లి రూరల్: ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



మొగుళ్లపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..



టేకుమట్ల: చాకలి ఐలమ్మ జయంతిలో పాల్గొన్న నాయకులు



ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



కాటారం: ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ వీరత్వం స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం అధికారులు, పలు సంఘాల, పార్టీల నాయకులు, పలువురు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో బస్‌స్టాండ్ సెంటర్లో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబులను, పెత్తందారులను, రజాకారుల అన్యాయాలను అక్రమాలను ఎదిరించిన వీరవనిత ఐలమ్మ అని పలువురు అన్నారు. - సాక్షి నెట్‌వర్క్



భూపాలపల్లి రూరల్: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



మొగుళ్లపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మల్హర్‌లో..

ప్లాస్టిక్‌ను సమూలంగా నిర్మూలిద్దాం..



మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

కాళేశ్వరం: ప్లాస్టిక్‌ను సమూలంగా నిర్మూలిద్దామని ఎంపీడీఓ కే.వెంకటేశ్వర్లు అన్నారు. మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ ఉపయోగించడం వలన భూమి పైన ఒక పొర తయారై, దాని వలన మానవులు రోగాల భారిన పడి వివిధ రకాల జబ్బులకు కారణం అవుతుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఇక నుంచి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు. ఈ సమావేశంలో కాళేశ్వరం దేవస్థానం సూపరింటెండెంట్ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వర్తక వ్యాపార సంఘ అధ్యక్షుడు గందెసిరి మధుసూదన్, రేణికుంట్ల శ్రీనివాస్, శనిగరం శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల అరుణ్, సత్యనారాయణ, హాజీబాబా, సందీప్, మహేశ్వర్ రెడ్డి, గణపతి రెడ్డి, ఇమ్రాన్, హోటల్ యజమానులు శ్రీనివాస్ రెడ్డి, చకినారపు సమ్మయ్య , చికెన్ సెంటర్ యజమానులు చిన్నాల శ్రీనివాస్, సత్తార్ పాల్గొన్నారు.

రేపు మహాజన సభ

భూపాలపల్లి రూరల్: జంగేడు సహకార సంఘ కార్యాలయంలో రేపు (శనివారం) ఉదయం 11:30 గంటలకు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ అధ్యక్షతన మహాజనసభ నిర్వహించనున్నట్లు సీఈఓ సల్ల రవీందర్ గురువారం తెలిపారు. సంబంధిత అధికారులు, రైతులు, సంఘ సభ్యులు హాజరుకావాలని కోరారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియాలో తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు బందు సాయిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. బంగ్లాస్ ఏరియాలో నలుగురు కాంట్రాక్ట్ కార్మికులను పని చేయడం లేదనే కారణంతో అకారణంగా పనిలోకి తీసుకోకుండా ఇంటికి పంపినట్లు తెలిపారు. కార్మికులను మానసికంగా వేధిస్తున్నారని చెప్పారు. పెనాల్టీలు వేసి వారి వేతనాల్లో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. కార్మికులపై పనిభారం తగ్గించి



జీఎం కార్యాలయం ఎదుట ధర్నాచేస్తున్న నాయకులు, కార్మికులు

వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, నాయకులు రాజయ్య, రమేష్, భిక్షపతి, రమేష్, లక్ష్మి, శంకర్, బాబు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

కాళేశ్వరం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మహదేవపూర్ మండల పారా లీగల్ వలంటీర్ (పీఎల్‌వీ) చీర్లవంచ రజని గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కోర్టులో రాజీ పడదలచిన కేసులు సివిల్, క్రిమినల్ కేసులు ఎక్సైజ్ భార్యాభర్తల కేసులు, యాక్సిడెంట్ కేసులు లోక్ అదాలత్ ద్వారా కాలయాపన జరగకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని కేసుల్లో రాజీమార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డీటీ కృష్ణ, పీఎల్‌వీ సందీప్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



కాళేశ్వరం: మాట్లాడుతున్న పీఎల్‌వీ రజని

రేగొండ: ఈ నెల 28 న నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌ను క్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మండల పారా లీగల్ వలంటీర్ రమేశ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజీపడదగిన అన్ని క్రిమినల్ సివిల్ కేసులు, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులను లోక్‌అదాలత్‌లో సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవచ్చన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లు మంజూరు



మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

కాళేశ్వరం: జిల్లా షెడ్యూల్ కులముల సహకార అభివృద్ధి కార్పొరేషన్ నుంచి మహదేవపూర్ మండలంలోని చంద్రుపల్లి గ్రామపంచాయతీకి ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లు 100 మంజూరయ్యాయని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. చంద్రుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామ సభకు హాజరైన ప్రజల సమక్షంలో ఈ పథకం గురించి వివరించి ఎస్సీల నుంచి కార్పొరేషన్ యూనిట్ల మంజూరైన యూనిట్ల కోసం సుమారు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ సభలో 41 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కార్పొరేషన్‌కు ఎస్సీ కులం, భూమిలేని నిరుపేదలు, సన్న చిన్నకారు రైతులు అర్హులన్నారు. యూనిట్ కాస్ట్ రూ.లక్ష వరకు అన్నారు. గొర్రెల పెంపకం, వ్యవసాయ పనిముట్లు డ్రం సీడర్, పవర్ విడర్, పవర్ స్ప్రేయర్, మెయిజ్ క్రషర్, రోటవేటర్, హోల్ డిగ్గర్ , తైవాన్ స్ప్రేయర్ యూనిట్ల కొరకు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఆదాయ ధ్రువీకరణ పత్రము, కుల ధ్రువీకరణ పత్రము, నిర్దేశిత ఫారం పూరించి దరఖాస్తు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి నేటి(శుక్రవారం)వరకు అందజేయాలని తెలిపారు. ఈ గ్రామ సభకు జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ , చంద్రుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శులు సురేష్, మంజూరు నవాజుద్దీన్, రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

రేగొండ: విద్యార్థులను లక్ష్య సాధన దిశగా నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని తహసీల్దార్ శ్వేత పేర్కొన్నారు. గురువారం గురువందనం వ్యాస పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు కొక్కొండ అరవింద ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ శ్వేత పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న సబ్జెక్ట్‌లో ఉన్నత స్థానాల్లో నిలబెట్టలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ప్రభాకర్, చంద్రశేఖర్, టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటరామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవిలత, కృష్ణ కుమారి, లక్ష్మీ, టీపీయూఎస్ జిల్లా నాయకులు విజయ్‌కుమార్, భాస్కర్ రావు, దిలీప్ కుమార్, సాగర్, నవీన్, శ్రీధర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో అధికారులు

కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేయాలని వినతి



సంఘం సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

రేగొండ(కొత్తపల్లిగోరి): చేపలు పట్టేందుకు కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేయాలని గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నకోడెపాక ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలోని పెద్ద చెరువును చైర్మన్, డైరెక్టర్లు కలిసి కాంట్రాక్టర్‌కు అప్పగిస్తూ తీర్మానం చేశారన్నారు. ఆ తీర్మానంపై సభ్యులు సంతకాలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేసి సభ్యులకు న్యాయం చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. తీర్మానంతో సంబంధం లేకుండా సభ్యులు చేపలు పట్టుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే తాను పరిష్కరిస్తానని మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు.

వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వీఆర్‌ఏల వారసులు

టేకుమట్ల: 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల కుటుంబ సభ్యులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ తహసీల్దార్ విజయలక్ష్మికి వీఆర్‌ఏల వారసులు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అమలు చేసిన చేసిన 81, 55 జీఓల వల్ల వీఆర్‌ఏల వారసులకు వారసత్వ ఉద్యోగాలను కల్పించారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల కొంత మందికి వారసత్వ ఉద్యోగాల రావాలని అందు కోసం ప్రస్తుత ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించామని తెలిపారు. ఇప్పటికైనా ఉద్యోగాల కోసం ఎదరు చూస్తున్న వీఆర్‌ఏల వారసులకు ఉ ద్యోగ అవకాశాలను వెంటనే కల్పించాలని ప్రభుతా ్వన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గంధం సురేష్, స ధాకర్, రహీం, మధూకర్, అల్లకొండ రాజయ్య, స్వరూప, లావణ్య, వరుంజ, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం సాయంత్రం భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ, పోలీస్ స్టేషన్ రోడ్డు, ఎమ్మార్వో రోడ్డులో రూ.కోటి 40 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీతో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జెడ్పీసీఈఓ, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) విజయలక్ష్మి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రశ్నించే సంఘం ఏఐటీయూసీ

భూపాలపల్లి అర్బన్: ఏ ప్రభుత్వాన్నయినా ప్రశ్నించేది ఏఐటీయూసీ సంఘం మాత్రమే అని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఏరియాలోని కేటీకే 1, 5వ గనుల్లో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీతారామయ్య, రాజ్‌కుమార్ హాజరై మాట్లాడారు. సింగరేణి లాభాల వాటాపై ఏఐటీయూసీపై ఇతర సంఘాలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమన్నారు. కార్మికుల పక్షాన ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. ఉనికి కోసమే సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. పది సంవత్సరాలుగా టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం రాజకీయ జోక్యంతో పైరవీలు, పదవులకు పరిమితమయ్యారని ఆరోపించారు. స్ట్రక్చర్ మీటింగ్‌లు జరగకుండా పది సంవత్సరాలు కార్మికులకు చేసింది శూన్యమని ఆరోపించారు. సింగరేణిలో నూతన గనులు ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తామని చెప్పారు. నాయకులు తిరుపతి, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, చంద్రమౌళి, రామచందర్, ఆసిఫ్‌పాషా, రాజేందర్, నాగేందర్‌బాబు, కుమారస్వామి పాల్గొన్నారు.



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సీతారామయ్య

గోదావరిలో చెత్త డ్రమ్ముల ఏర్పాటు

కాళేశ్వరం: ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశాలతో కాళేశ్వరం గోదావరి ప్రధాన ఘాటు వద్ద గురువారం ప్లాస్టిక్ చెత్త డ్రమ్ములను కాళేశ్వరం దేవస్థానం, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. శని, ఇతర పూజలకు వచ్చిన భక్తులు గోదావరిలో స్నానాలు చేసి పాత బట్టలు, ఇతర వ్యర్థాలు పడేయడంతో తీవ్రదుర్గంధం, అపరిశుభ్రత ఏర్పడడడంతో ప్రిన్సిపల్ సెక్రటరీ చర్యలు తీసుకున్నారు. దీంతో చెత్త డ్రమ్ములు గోదావరి ఘాటు వద్ద ఏర్పాటుతో భక్తులు పాతబట్టలు, ఇతర వ్యర్థాలను డ్రమ్ముల్లో వేయాలని సూచించారు. చెత్తచెదారంతో పాటు బట్టలు వేయాలని డ్రమ్ములపై సూచిక బోర్డులు అంటించారు. మొదటగా ఆరు డ్రమ్ములతో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశామని, డ్రమ్ములను ప్రతి రోజు అందులోని చెత్తను సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, దేవాలయ రికార్డ్ అసిస్టెంట్ దూది శ్రీనివాస్, కారోబార్ సాయికిరణ్, దేవస్థానం, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



గోదావరి వద్ద ప్లాస్టిక్ చెత్తడ్రమ్ములు

బాధిత కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన రేనుకుంట్ల సారమ్మ, దాసారపు రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంగి రవి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మృతుల కుటుంబ సభ్యులకు అంబేడ్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబాని 25కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నేరేళ్ల రామకృష్ణగౌడ్, ఎల్కటి రాజయ్య, పాల శంకర్, దొంతుల శ్రీనివాస్, మాదం కొమురయ్య, శాస్త్రాల కిరణ్, మద్దెల కుమార్, బండ శ్రీకాంత్‌పాణి, కొయ్యల చిరంజీవి. నాంపెల్లి వీరేశం, తదితరులు పాల్గొన్నారు.